# డాక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు



**అందోల్ నియోజకవర్గం (ప్రతినిధిమార్చి31, ( ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా,: ఆందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న ముస్లిం మైనారిటీ కాలనీలో కనీస సౌకర్యాలు లేక మైనార్టీలు చాలా అవస్థలు పడుతున్నారు, కనీసం మురికి కాలువలు లేకపోవడంతో, అక్కడి మురుగునీరు, ఎవరి మురుగునీరు వారి ఇంటి ముందు నిలవడంతో అమురుగునీరుపై దోమల బెడద ఎక్కువ కావడంతో, పంచాయతీ సెక్రెటరీ దోమల మందు పిచికారి చేయించకపోవడంతో, దోమల కాటు వల్ల ఆకాలనీవాసులు, డెంగు మలేరియా, వంటి విష జ్వరాలతో పుల్కల్ మండలంలో నివసిస్తున్న మైనార్టీలు, నిరుపేదలు కావడంతో, వారి కుటుంబ పోషణ కోసం, ఎండనక వాననక అనునిత్యం, కూలి పని చేసుకుంటూ, తమ కుటుంబాన్నిపోషించుకుంటున్నారు, కానీ దోమల బెడద వల్ల వచ్చే రోగాలను తగ్గించుకోవడానికి, మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్నారు, అక్కడి ఆసుపత్రి డాక్టర్ సాయికిరణ్, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, తమ ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు దీంతో మండలంలోని రోగులు సంతోషం వ్యక్తం చేస్తూ, వారు మాట్లాడుతూ, ఇలాంటి వైద్యాధికారికి రోగులు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తూ, ఇలాంటి వైద్యాధికారి చేసిన మేలు, తాము ఎప్పుడు కూడా మరువబోమని, పుల్కల్ మండల ఆయా మారుమూల గ్రామాల రోగులు, పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి కిరణ్ కు, ఎప్పటికీ రుణపడి ఉంటామని, పలువురు రోగులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఇక ముందు కూడా రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వారికి మెరుగైన వైద్యం అందించి, వారి మన్ననలను పొందాలని, మండలంలోని పలు గ్రామాల ప్రజలు, వారి అభిప్రాయాలుతెలియజేశారు,....

# పెద్దారెడ్డిపేటలో ఘనంగా ఉగాది సంబరాలు



**అందోల్ నియోజకవర్గం ప్రజనిది మార్చి 31 (ప్రజాబలం )** అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల పెద్దారెడ్డిపేట, గ్రామంలో గల శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయం, ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించామని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, తెలుగు (విశ్వవసునామ) నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు ప్రసాదించాలని, పెద్దారెడ్డిపేట్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెద్దగొల్ల శివ చందర్,అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో శ్రీ సిద్దేశ్వర ఆలయం నుండి స్వామివారి విగ్రహాలను ఊరేగింపుగా పురవీధుల్లో, భాజా భజంత్రీలతో, కోలాటాలు ఆడుతూ, సింగూరు ప్రాజెక్టు గంగమ్మ ఒడిలో, విగ్రహాలను కడిగి ఆలయానికి తీసుకొచ్చామని అన్నారు, ఉగాది రోజున సూర్యోదయం నుండి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పండితులచే ఈ నూతన సంవత్సర పంచాంగ శ్రవణం వినిపిస్తామని అన్నారు, సాయంత్రం వేళ రైతులు వారి ట్రాక్టర్లను వరుసగా గ్రామంలో డప్పు చప్పులతో ఆటపాటలతో ఊరేగించి, శ్రీ సిద్దేశ్వర ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ట్రాక్టర్లను,ఎడ్లబండ్లను, తింపి వారి మొక్కులను తీర్చుకుంటారు, ఈ నూతన (విశ్వవసునామ ) తెలుగు సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవవసంతం ఆనందమయం కావాలని, కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికీ తెలుగు (విశ్వ వసు నామ) నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు, తెలియజేశారు, ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజ మల్లయ్య, సురేందర్,,సత్యం,అశోక్, ఆంజనేయులు, ముదిరాజ్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రాము, రాజు పటేల్, గుడాల విష్ణు, గ్రామ యువకులు భక్తులు పాల్గొన్నారు..

# ఆర్.ఎస్ఐ.గా పదవి విరమణ పొందిన 17వ పోలీస్ బెటాలియన్ నారాయణ.



**రాజన్న సిరిసిల్ల( ప్రజాబలం ),** 17 వ బెటాలియన్ కు చెందిన ఆర్.ఎస్ఐ. వై. నారాయణ సోమవారం రోజున పదవీ విరమణ పొందారు. 1983 వ బ్యాచ్ కి చెందిన ఇతను మొదట కానిస్టేబుల్ గా భర్తీ అయ్యి,1993 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది,2018 సంవత్సరంలో ఏ ఆర్ ఎస్ ఐ గా పదోన్నతి పొంది,2021 సంవత్సరంలో ఆర్ఎస్ఐ పదోన్నతి పొంది 41 సంవత్సరాల నాలుగు నెలల పోలీస్ వృత్తిలో విధులు నిర్వహించి, నారాయణ 2023 సంవత్సరంలో విశిష్ట సేవా పథకం అందుకున్నారు. ఈ సందర్భంగా 17వ బెటాలియన్ కమాండెంట్ ఎమ్ఐ సురేష్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో సుదీర్ఘకాలంగా అంకితభావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న ఆర్ఎస్ఐ వై. నారాయణ కు అభినందనలు తెలియజేశారు. కర్తవ్య నిర్వహణ కోసం తమ సుఖసంతోషాలను త్యాగం చేసి శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అంకితం అవుతారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో కుటుంబ సభ్యుల బాధ్యత ఎంతో ఉంటుందని, రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని సూచించారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వీలైతే సమాజ సేవలో పాలుపంచుకోవాలన్నారు. రిటైర్మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేయాలన్నారు. పోలీస్ శాఖ తరపున అందాల్సిన ఇతర ప్రయోజనాలన్నీ త్వరలో అందాల చూస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, ఆర్ ఐ %డ% ఆర్ఎస్ఐలు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొని వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## వాట్సాప్ లో అభ్యంతరకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు, మొబైల్ ఫోన్ సీజ్.

## రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు. ఎస్సై రామ్మోహన్.



**రాజన్న సిరిసిల్ల, ( ప్రజాబలం ),** తంగళ్ళపల్లి మండలంలోని పలు వాట్స్అప్ గ్రూపులలో తన మనోభావాలు దెబ్బ తినే విధంగా, తనను కించపరిచే విధంగా రాంచంద్రాపూర్ నివాసుడు బొడ్డు శ్రీధర్ తండ్రి దుర్గయ్య పోస్టులు పెట్టాడని చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన బైరినేని రాము చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఆదివారం నిందితుని వద్ద నుంచి మొబైల్ ఫోన్ను స్వాధీనపరచుకొనైనది. శాంతిభద్రతదలకు విఘాతం కలిగించే విధంగా, రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెట్టినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోబడును అని తంగళ్ళపల్లి ఎస్సై రామ్మోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబుయాదవ్ చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం ప్రతినిధి మార్చి 31 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు కీర్తిశేషులు మాజీ ఎంపీపీ పల్లెబోయిన శంకర్ పల్లెబోయిన చంద్రం గారి మాతృమూర్తి ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వగ్రామ మైన రఘునాథపాలెం మండలం బూడిద%శీ%పాడు గ్రామంలో మరణించడంతో మంగళవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మాతృమూర్తి చనిపోవడంతో వారి కుమారుడైన పల్లెబోయిన చంద్రం ను ఓదార్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రం మాతృమూర్తి చనిపోవడం చాలా తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, మలీదు వెంకటేశ్వర్లు మలీదు నాగేశ్వరరావు చేతుల నాగేశ్వరరావు,కాకనబోయిన మధు, వాకధాని పుల్లారావు పల్లె బోయిన రవి అల్లిక అంజయ్య, పల్లెబోయిన పుల్లారావు,వాకదాని కోటేశ్వరరావు మొరిమేకల కోటయ్య, బండారు ప్రభాకర్, దేవరాజ్ శీలం పుల్లయ్య భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, చిర్ర శంకర్ కాకనబోయిన బోయిన సంగయ్య పల్లెబోయిన చంద్రం తదితరులు పాల్గొన్నారు

# శివనామస్మరణంతో మార్మోగిన రాజన్న ఆలయం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉగాది పండుగ కావడం, సోమవారం రోజున ముస్లింల రంజాన్ పండుగ కావడంతో వరుసగా రెండు రోజులు సెలవు దినాలు రావడంతో సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేములవాడకు చేరుకొని, వేకువజాము నుండి స్వామివారికి తలనీలాలు సమర్పించి, పవిత్ర ధర్మగుండంలో కుటుంబ సభ్యులతో స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా వెళ్లి శివునికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకుని, తదనంతరం స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న భక్తులు గండ దీపం వెలిగించి, తమ గండలు తొలగించాలని, తమ పిల్ల,పాపలను, తమ పాడి పంటలను, తమ పిల్లల చదువులను, తాము చేసే పనులలో సఫలీకృతం కావాలని ఆ రాజన్నను వేడుకున్నారు. వేసవికాలం కావడంతో విపరీతమైన ఎండ వేడిమిని తట్టుకొని, గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉండి రాజన్న దర్శించుకున్నారు. రాజన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు భక్తులకు తాగునీటి సౌకర్యం, తదితర ఏర్పాట్లను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సోమవారం రోజున రాజన్న ఆలయానికి సుమారుగా 50 వేల మంది భక్తులు రాజన్నను దర్శనం చేసుకున్నట్టు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.

# అర్హులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి.

## ఏప్రిల్ 5వ తేదీలోగా కార్యాలయాలు అందజేయాలి.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



**వేములవాడ టౌన్, ( ప్రజా బలం),** జిల్లాలోని అర్హులైన యువత రాజు యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఒక ప్రకటనలో సోమవారం రోజు పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలు ( ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన మరియు పార్సి) లకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించా లనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించింది అని తెలిపారు.

అర్హత మరియు ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

అభ్యర్థులు పూరించిన దరఖాస్తు ఫారం ను డౌన్లోడ్ చేసుకొని, హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జతపచ్చి మండల ప్రజా పాలన సేవా కేంద్రం ( గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీవో కార్యాలయం ) లేదా మున్సిపల్ కమిషనర్( పట్టణ ప్రాంతాలు) లో సమర్పించాలని స్పష్టం చేశారు.

అవసర మైన పత్రాలు ఇవే.

ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ( తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత జారీ చేయబడినది). శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ ( రవాణా రంగ పథకాలకు ). పట్టాదార్ పాస్ బుక్ ( వ్యవసాయ పథకాలకు). సదరం సర్టిఫికెట్ ( పి డబ్ల్యు డి ల కోసం ). పాస్ పోర్ట్ సైజ్ ఫోటో. దుర్భాల( బలహీన) సమూహ ధ్రువీకరణ పత్రం ( మండల స్థాయి కమిటీ ధ్రువీకరించబడినది).

ఆదాయపరిమితి.

గ్రామీణ ప్రాంతాలు: సంవత్సరానికి రూపాయలు1,50,000/-. పట్టణ ప్రాంతాలు: సంవత్సరానికి రూపాయలు2,00,000/-( మున్సిపాలిటీలు, నగర పంచాయతీ లు). రేషన్ కార్డు వివరాలను దరఖాస్తు ఫారం లో ఇవ్వాలి మరియు రేషన్ కార్డు అందుబాటులో లేని సందర్భాలలో మాత్రమే, అభ్యర్థులు "మీ – సేవ " జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.

అభ్యర్థుల వయోపరిమితి.

వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు(2024 సంవత్సరం జూలై 1 నాటికి) వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు21-60 సంవత్సరాలు(2024 సంవత్సరం జూలై 1 నాటికి ). నిధుల కేటాయింపు, యూనిట్ ధర, సబ్సిడీ, బ్యాంకు లోన్.

ఎకనామిక్ సపోర్ట్ స్కీములు:

1) యూనిటీ ద్వారా రూపాయలు 50,000/- వరకు100%. 2) యూనిట్ ద్వారా రూపాయలు50,001 నుండి రూపాయలు1,00,000/- వరకు. 90% రాయితీ10%. 3) యూనిట్ ద్వారా రూపాయలు 1,00,001 నుండి రూపాయలు2,00,000/- వరకు80% రాయితీ20%. 4) యూనిట్ ధర రూపాయలు2,00,001 నుండి రూపాయలు4,00,000/- వరకు70% రాయితీ30%. 5) దుర్భాల( బలహీన) సమూహం( రూపాయలు1,00,000/- వరకు 100%(90% రాయితీ 10% ఈ ఎం ఎఫ్ )6) చిన్న నీటిపారుదల 100%

మిగతా వివరాలకు జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

